తేది: 10/12/09

శ్రీయుత గౌరవనీయులైన చైర్మన్ గారికి
నమస్కారములు
(పుష్పగిరి విట్రియో రెటీనా ఇన్స్టిట్యూట్, సికింద్రాబాద్)

నా పేరు ఆలేటి బాపే పార్వతమ్మ

భర్త: శంకరయ్య, గాంధీనగర్, 2వ వార్డు యానాదికాలనీ జగ్గయ్యపేట నివాసిని. నాకు గత 18 సం॥రాలుగా చూపు లేకుండా పోయింది. నాకు ఇద్దరు పిల్లలు ఒక అబ్బాయి. ఒక అమ్మాయి. అబ్బాయి, కోడలు నన్ను పట్టించుకునేవాళ్ళు కాదు. అమ్మాయి, అల్లుడు నా యెడల శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రక్కవాళ్ళు, బంధువులు, నా భర్త నన్ను పట్టించుకునేవారు కాదు. పురుగులు, మట్టి, దుమ్ము ఏది కనిపించేది కాదు. అన్నింటిని అన్నంలో కలిపి తినేదాన్ని. ఒకరి సహాయం లేకుండా నడిచేదాన్ని కాదు. ఎన్నో ఆసుపత్రులు తిరిగాము, కాని వారు నా కంటి నరాలు చచ్చి పడిపోయాయని అనేవారు. నాకు చూపు రాదని చెప్పేవారు. అది విని ఏడ్చేదాన్ని. చేసేదేమీ భగవంతుని తల్చుకునేదాన్ని, నిత్యం నరకం అనుభవించేదాన్ని, జీవితం చాలా భారంగా వుండేది.

→